జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం



సోమవారం | 2 | ఫిబ్రవరి | 2026 | పేజీలు : 4

## ఫిబ్రవరి 28 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అంక్షలు అమలు

### - పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ఫిబ్రవరి 28వ తేదీ వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అంక్షాలు అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. సిటీ పోలీస్ యాక్ట్ ఆంక్షలు అమలుల్లో ఉన్నందున అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు,సమావేశాలు, ఊరేగింపులు, ధర్నాలు, బహిరంగ సభలు, ప్రజలు గుమిగూడి ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించడానికి సన్నాహాలు చేయరాదని తెలిపారు. అనుమతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహిస్తే నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించేందుకు దారి తీసే సమావేశాలు,జన సమూహం చేయడం పూర్తిగా నిషేధమని తెలిపారు. అదేవిదంగా..

# అభివృద్ధికే ఓటేయండి

## కాంగ్రెస్ తోనే అభివృద్ధి : మంత్రి కొండా సురేఖ



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :**
ఆదివారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ అధ్యక్షతన జరిగిన పత్రికా విలేఖరుల సమావేశంలో ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్ మున్సిపల్ ఎన్నికల ఇంచార్జి రాష్ట్ర అటవీ పర్యావరణ,దేవాదాయ శాఖామాత్యులు కొండా సురేఖ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వర్యులు కొండా సురేఖ మాట్లాడుతూ గత పాలకులు ప్రజా శ్రేయస్సు మరచారని, రేషన్ కార్డులు ఇవ్వకుండా, డబుల్ బెడ్ రూంలు తూతూ మంత్రంగా కొనసాగిచారని,కోట్లాది రూపాయలు దండుకోవటమే పరమావధిగా పరిపాలనగావించారని ఎద్దేవా చేశారు. అందుకు ప్రజలు గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పి,కాంగ్రెస్ పార్టీ కి అధికారాన్ని కట్టబెట్టారని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ప్రజా పాలన గావిస్తున్నామని, పేదలకు రేషన్ కార్డులు, ఉచిత బస్ సౌకర్యం,నిరు పేదలకు, ఉచిత విద్యుత్, రైతు బంధు, రైతు రుణమాఫీ అనేక అభివృద్ధి పనులను చేసి అన్నివర్గాల ప్రజల మన్ననలుపొందామని అందుకు నిదర్శనం మొన్న జరిగిన గ్రామీణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ మద్దతు దారులను అధిక సంఖ్యలో గెలిపించారని దాని ఫలితంగా ప్రజాపాలన గావిస్తున్న మా ప్రభుత్వానికి మద్దతుగా భావిస్తున్నామని ప్రజా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో అనేక అభివృద్ధి పనులను చేస్తున్నామని,అదేవిధంగా మునిపాలిటీలలోని ప్రజలు మున్సిపాలిటీల అభివృద్ధి జరగాలనే దిశగా పయనించాలని ప్రజా మద్దతుతో మున్సిపాలిటీలను మరింత అభివృద్ధి చేస్తామని అన్నారు,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. మున్సిపల్ వార్డ్ కౌన్సిలర్లగా ఒకరి కంటే ఎక్కువ ఉన్న దగ్గర శాసనసభ సభ్యులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు, ముఖ్య నాయకులు,కార్యకర్తలు అందరూ కలిసి గెలిచే అభ్యర్థులను ఎన్నుకోవాలని దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి తెలంగాణ రాష్ట్ర పార్టీ ఇంచార్జి మీనాక్షి నటరాజన్,టి పి సి సి అద్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఏ ఐ సి సి సెక్రటరీలు ...

**వివరాలు 4లో..**

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### హామీల సాధన కోసం క్షేత్ర స్థాయిలో పోరాటాలకు సిద్ధం

### నేలకొండపల్లి కి 12 న రానున్న కోదండరామ్



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి:**
తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ జన సమితి జిల్లా ఇంచార్జీ గోపగాని శంకర్రావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.... కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయించేందుకు అవసరమైతే క్షేత్ర స్థాయిలో పోరాటాలు నిర్వహించాలని సూచించారు. తెలంగాణ ..

**వివరాలు 4లో..**

## ఖమ్మంలో అత్యాధునిక 'కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్' ప్రారంభం

### ఖమ్మం నగర ప్రజలకు మెరుగైన, అత్యాధునిక వైద్య సేవలను అందుబాటులో..



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి :**
స్థానిక వైరా రోడ్డులో నూతనంగా నిర్మించిన కూరపాటి హాస్పిటల్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా విచ్చేసి, రిబ్బన్ కట్ చేసి హాస్పిటల్‌ను ప్రారంభించారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ వైద్య రాజధానిగా ఖమ్మం మారుతుందని ఖమ్మం నగరం..

4లో

# ఏపీ ముఖ్యమంత్రి పై సంస్కారహీనుడు

## - అంబటి రాంబాబు అసభ్యకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన ఖమ్మం జిల్లా టీడీపీ నేతలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**
ఆదివారం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర నాయకులు ఖమ్మం ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు, హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్, వడ్డేం విజయ్, లు టిడిపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ మా జాతీయ నాయకుడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడుని చెప్పలేని విధంగా బూతు మాటలతో అసభ్యకరంగా మాట్లాడిన అంబటి రాంబాబును కఠినంగా శిక్షించాలని, సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రిని ఇలా తిట్టడం అనేది గోరాతి ఘోరమైన చర్య ఇలాంటి దుర్మార్గులను ఉపేక్షించేది లేదనీ, ప్రతిపక్ష హోదా కూడా లేని వైసిపి నేతలు ఇలా గుండాల వలే ప్రవర్తించడం సరికాదని అన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం, వ్యక్తి నీ ఉద్దేశించన భాష అత్యంత హేయమైనది. ఒక బాధ్యతాయుతమైన పదవిలో పనిచేసిన వ్యక్తి ఇలాంటి బూతు పురాణం అందుకోవడం ప్రజాస్వామ్యానికే గొడ్డలిపెట్టు. ఇది వ్యక్తిగత దూషణ, అసభ్యతతో, సంస్కారహీనమైన భాషతో కూడుకున్నది. ఇది తెలుగు రాజకీయ సంస్కృతిని దిగజార్చేలా ఉంది గౌరవప్రదమైన పదవిలో ఉన్న వ్యక్తి పై బహిరంగంగా బూతులు మాట్లాడటం రాజ్యాంగాన్ని అవహేళన చేసి వ్యవస్థలను అగౌరవపరచడమే. ప్రజల మధ్య విద్వేషాలను ప్రేరేపించేలా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అసభ్య పదజాలంతో మాట్లాడటం చట్టరీత్యా నేరం. సమాజంలో ఇలాంటి ధోరణిని పునరావృతం కాకుండా అరికట్టాలంటే ఇలాంటి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. రెండేళ్లయినా పిచ్చి కుక్కల్ని ఇంకా మొరగనిస్తున్నందుకు, నీచని కృష్ణుని నాయకులను, ఇంకా సమాజంలో తిరగనిస్తున్నందుకు, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, చాలా సీరియస్ గా అలోచించి, నిర్ణయాలు తీసుకోవాలనీ లేదా రాష్ట్రాన్ని రావణకాష్టంగా మార్చి, అల్లర్లు సృష్టించి, అభివృద్ధిని అడ్డుకొని పారిశ్రామిక పెట్టుబడి దార్లను వెనక్కు వెళ్ళేటట్లు చేసి, రాష్ట్రపతి పాలనా దిశగా రాష్ట్రాన్ని తీసుకెళ్లాలని, ఆ దుర్మార్గుల ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు, అనంతరం టిడిపి కార్యాలయం నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన ర్యాలీగా బయలుదేరి స్థానిక జిల్లా పరిషత్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకొని రాజ్యాంగ పరిరక్షణ కోసం అంబేద్కర్ కి వినతిపత్రం అందించడం జరిగింది, కొద్దిసేపు నిరసనగా రాస్తారోకో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుత్తా సీతయ్య, మందడపు సుధాకర్, వాసిరెడ్డి భాస్కరరావు, గుండెపిన్నీ నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్, నల్లమల శ్రీనివాస్, మునగపాటి సంపత్, తలపనేని జయరాం, ఓర్సు కృష్ణ, తాడిశెట్టి స్వాతి, మంగమ్మ, పావని, లావణ్య, కందిబండ నరసింహారావు, చింతనిప్పు నాగేశ్వరరావు, కూచిపూడి జై, కృష్ణ ప్రసాద్, కృష్ణమాచారి, కొలికొండ మురళి, కాసాని బ్రహ్మం, ఎల్లంకి నరసింహారావు, చావా నరేందర్, కోవెలమూడి జగదీష్, ఎర్నం జేమ్స్, వాడపల్లి బిక్షపతి, నారాయణ, శ్రీనివాస్, కర్నాటి సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ గుర్తు ఎవరికిచ్చిన అందరు పని చేయాల్సిందే.. మంత్రి కొండా సురేఖ

## - వైరా కాంగ్రెస్ వర్గ విభేదాలతో సతమతం.!



**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 1 ప్రజాజ్యోతి**
వైరా మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డులను తెలుసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ నాయకులందరు సమిష్టిగా పనిచేసి పురపాలకాన్ని కైవాసం చేసుకోవాలని, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీల ఇన్చార్జిగా వచ్చిన ఆమే ఆదివారం వైరా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి మున్సిపాలిటీని గెలిపించుకోవాలని అన్నారు. వర్గ విభేదాలతో పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే, అధిష్టానం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఐక్యంగా ముందుకు పోవాలని అన్నారు. మున్సిపాలిటీలో 190 మంది నామినేషన్ వేస్తే కాంగ్రెస్ పార్టీ నుంచి 92 మంది నామినేషన్ వేశారని, వారందరికీ టిక్కెట్లు సాధ్యం కాదు కాబట్టి, 20 వార్డులకి 20 మందికి మాత్రమే బీ ఫాములు సాధ్యమైద్దని అన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి అందరూ కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకోవాలని తెలిపారు. పార్టీ బీఫామ్ రానివాళ్లు నిరాశ చెందవద్దని, పార్టీలో అనేక నామినేట్ పదవులు ఉన్నాయని పార్టీని నమ్ముకున్న నాయకులకు కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ కుటుంబం అని తెలిపారు. వైరా కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర హస్తకళలలో చైర్మన్ నాయుడు సత్యం, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మార్క్ పెయిడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, ఏఎంసీ చైర్మన్ బొల్ల గంగారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, ఖమ్మం నగర అధ్యక్షులు చౌదరి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సౌజన్య, నాయకులు మెట్టపల్లి నాగి, పనితి సైదులు, ఎడ్లపల్లి వీరయ్య చౌదరి, నంబూరు కార్తీక్, రత్నాకర్, పొదిలి హరినాద్, కనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ వైద్యుల ఐక్యవేదిక సన్నాహక సమావేశం

## - తిరుమలాయపాలెం లో ఘనంగా నిర్వహణ



**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి ) :** పట్టణ గ్రామీణ వైద్యుల ఐక్యవేదిక ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో శ్రీకృష్ణ తిరుమలాయపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో సన్నాక సమావేశం ఘనంగా జరిగింది. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు ప్రస్తుత పరిస్థితిలో ఎదురవుతున్న సమస్యలు భవిష్యత్తు కార్యచరణ పై సమావేశం విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ హాజరై మాట్లాడుతూ.... గ్రామీణ వైద్యులు ప్రజలకు అందిస్తున్న సేవలు పరిమితికి మించి వైద్యం చేస్తే చట్టపరమైన పరిమితులను దాటి వైద్య సేవలు అందించవద్దని నిబంధనలకు లోబడి సేవలు అందిస్తేనే వైద్యులకు ప్రజలకు రక్షణ ఉంటుందని సూచించారు. అలాగే గ్రామాల్లో ఆర్ఎంపి, పి.ఎం.పి వైద్యుల ప్రజలకు అందిస్తున్న సేవలు సమాజం గుర్తించి ఆదరించాలన్నారు. అత్యవసర సమయాల్లో ప్రభుత్వ వైద్య వ్యవస్థకు తోడుగా గ్రామీణ వైద్యులు కీలకపాత్ర పోషిస్తున్నారు అభిరాయపడ్డారు. ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామీణ వైద్యులు అధ్యక్షులు దుబ్బాకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వ వైద్య సేవలు అందని వేల ప్రజల ప్రాణాలను కాపాడుతుంది ఆర్ఎంపి పిఎంపి వైద్యులే అత్యవసర పరిస్థితుల్లో తొలి స్పందన సేవలందిస్తుండగా మా పాత్రను ప్రభుత్వం గుర్తించి చట్టపరమైన భద్రతతో పాటు గౌరవని కల్పించాలని కోరారు. ప్రభుత్వం ఆర్ఎంపి, డాక్టర్ల సేవలన అధికారికంగా గుర్తించి తన తగిన రక్షణతో పాటు స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గోకినపల్లి బోసు కందగట్ల శ్రీను లక్ష్మీనారాయణ తదితర ఆర్ఎంపీలు పాల్గొన్నారు

# కేసీఆర్ ను సిట్ విచారణ చేయడం కక్ష సాధింపే.

## - ఆరు గ్యారెంటీలను అమలు చేయలేక కెసిఆర్ పై వేధింపులా.
## - మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల.



**కారేపల్లి, ఫిబ్రవరి 1, ప్రజా జ్యోతి :**
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రాణాలకు తెగించి ఉద్యమం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమనేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను సిట్ అధికారులు విచారణ పేరుతో వేధింపులకు గురి చేయటం కక్ష సాధింపు చర్యేనని బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ముత్యాల సత్యనారాయణ ఆరోపించారు. ఆదివారం సింగరేణి మండల పరిధిలోని కారేపల్లి క్రాస్ రోడ్ లో ఖమ్మం ప్రధాన రహదారిపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను ఫోన్ టాపింగ్ కేసులో ఇరికించేందుకే సిట్ అధికారులు విచారణ చేయడం సరైన పద్ధతి కాదని, ఆర్ గ్యారంటీలను వెంటనే అమలు చేయాలని నినాదాలు చేస్తూ మండల బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో చేపట్టారు. దాదాపు గంట వరకు సాగిన ఈ రాస్తారోకో లో ముత్యాల సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలను అమలు చేయలేక ప్రజల దృష్టిని మరల్చేందుకే కెసిఆర్ పై విచారణ చేస్తున్నారని విమర్శించారు. రైతులకు యూరియా సరఫరా చేయడంలో విఫలమైన ప్రభుత్వం గిట్టుబాటు ధర, రైతు భరోసా ఇవ్వకుండానే రైతులను మభ్యపెట్టడం ఎంతవరకు సమంజసం అన్నారు. మున్సిపల్ ఎన్నికలలో దొడ్డిదారిన గెలవడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రులు, ఎమ్మెల్యేలు బి ఆర్ఎస్ పార్టీ తరపున నిలబడ్డ అభ్యర్థులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని పేర్కొన్నారు. దాదాపు గంట వరకు సాగిన రాస్తారోకో సందర్భంగా రహదారిపై రెండువైపులా భారీగా వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న కారేపల్లి ఎస్ ఐ బైరు గోపి తన సిబ్బందితో వచ్చి ట్రాఫిక్ ను క్లియర్ చేశారు. ఈ రాస్తారోకోలో మాజీ జడ్పిటిసిలు ఉన్నం వీరేందర్, వాంకుడోత్ జగన్ నాయక్, కొత్త తండా సర్పంచ్ ధారావత్ మంగీలాల్, తాత వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచులు బానోతు రాందాస్, జరపల హచ్చు, బానోత్ శంకర్, బానోతు మోహన్, నాయకులు డొంకెన రవీందర్, మణికొండ నాగేశ్వరరావు, మాలోతు పడిత్యా, తాతా ఉపేందర్ గుగులోతు రవి, బట్టు శ్రీను, బానోతు రాంపండు, షేక్ కాజా, షేక్ సైజ్ జాన్, మంగ్య, పురం అంజయ్య, దొంతు దాస్, సురభి సాగర్, రేఖ ప్రసాద్, షేక్ పాషా, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# దమ్మాయిగూడెం గ్రామంలో గౌడ సంఘం నూతన అధ్యక్షుడి ఎన్నిక బోడపట్ల నాగేశ్వరరావు గౌడ్

**తిరుమలయపాలెం మండలం, దమ్మాయిగూడెం గ్రామం**



**తిరుమలాయపాలెం 1 ఫిబ్రవరి (ప్రజా జ్యోతి):** 2026తిరుమలయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామ గౌడ సంఘానికి నూతన అధ్యక్షుడిగా బోడపట్ల నాగేశ్వరరావు గౌడ్ ఎన్నికయ్యారు. గ్రామంలోని గౌడ సంఘ సభ్యుల సమక్షంలో జరిగిన సమావేశంలో ఈ ఎన్నిక ప్రక్రియ నిర్వహించబడింది. సభ్యుల ఏకగ్రీవ అభిప్రాయంతో బోడపట్ల నాగేశ్వరరావు గౌడ్‌ను అధ్యక్ష పదవికి ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మరియు సంఘ సభ్యులు ఆయనకు అభినందనలు తెలిపారు. గౌడ సంఘ అభివృద్ధి, సామాజిక ఐక్యత, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, సంఘ సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లడం తన ముఖ్య లక్ష్యాలుగా పనిచేస్తానని నూతన అధ్యక్షుడు నాగేశ్వరరావు గౌడ్ తెలిపారు. సంఘ సభ్యులు మాట్లాడుతూ, ఆయన నాయకత్వంలో గౌడ సంఘం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. సమావేశంలో గ్రామానికి చెందిన పలువురు ప్రముఖులు, సంఘ సభ్యులు అధ్యక్షులు బోడపట్ల నాగేశ్వరావు గౌడ్ , పానుగంటి సోమయ్య గౌడ్ , వేముల ఎంకన్న, బోడపట్ల వెంకటయ్య, మల్లం రమేష్ ,బోడపట్ల ఉపేందర్, వేంపల్లి శ్రీను, చీకటి వీరన్న, చీకటి శ్రీను, చామకూరి అంబరీష్ గౌని భద్రయ్య, చీకటి నవీన్ గౌడ్, వేముల మల్లేశం, మల్ల వెంకన్న గౌడ్, సుదగాని వెంకన్న బండి ఉపేందర్ గౌడ్, గౌనీ ఉదయ్ గౌడ్, వేంపల్లి నరేష్ గౌడ్, బోడపట్ల సతీష్ గౌడ్, మల్లం సతీష్ గౌడ్ , బోడపట్ల కృష్ణ, బోడపట్ల భరత్ గౌడ్, వడ్డబోయిన కిషోర్ ,వేముల నాగార్జున గౌడ్ బోడపట్ల శివాజీ గౌడ్, తదితరులు పాల్గొన్నారు,

# సామాన్యుల నడ్డి విరిచే బడ్జెట్

## - నిరాశ నిస్పృహలకు గురి చేసిన బడ్జెట్ నూతి సత్యనారాయణ గౌడ్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**

కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఆదివారం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్లో సామాన్యులను పూర్తిగా -విస్మరించారని సంపన్న వర్గాలకు ఊతమిచ్చేవిధంగా కేటాయింపులు ఉన్నాయని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. ఈ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలకు ఈ బడ్జెట్లో ఎక్కడ పరిష్కారం చూపే ప్రయత్నం చేయలేదని ఆయన తెలిపారు. ఈ బడ్జెట్ పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తుందని మోడీ ప్రభుత్వం కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూలమని ఈ బడ్జెట్తో మరోసారి తేటతెల్లమైందన్నారు. భారతదేశంలో అత్యంత ప్రమాదకర స్థాయికి నిరుద్యోగ సమస్య చేరుకుందని దేశ జనాభాలో సగానికి పైగా ఉన్న యువత నిరుద్యోగంతో ఇబ్బందులు పడుతుందని ఉద్యోగ, ఉపాధి కల్పన రంగాలను ఎక్కడ ఈ బడ్జెట్లో ప్రస్థావించలేదని నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వాస్తవానికి దూరంగా బడ్జెట్లో అంకెల గారడీ చేశారు తప్ప మరోకటి లేదన్నారు. మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి ప్రజల గురించి ఈ బడ్జెట్లో ఎక్కడ ప్రస్థావన



లేదన్నారు. ముఖ్యంగా గ్రామీణ పేదలకు సంబంధించి జాతీయ ఉపాధి హామీ పథకం పేరును విబి జి రామ్ జీ గా మార్చి పూర్తిగా తొలగించే ప్రయత్నాన్ని చేస్తుందని నూతి తెలిపారు. కేటాయింపులు చేసినప్పటికీ రాష్ట్రాలు 40 శాతం భరించాలని చెప్పటం ద్వారా ఈ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం నీరుగారుస్తుందన్నారు. విద్య,వైద్య రంగాలను పూర్తిగా విస్మరించిందని విద్య, వైద్యం లేని భారతదేశం ఎలా పురోగమిస్తుందని ఆయన ప్రశ్నించారు. ఈ దేశంలో ఇప్పటికీ మెజార్టీ ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించారని కేటాయింపులు సరైన రీతిలో లేవని ఆయన తెలిపారు. బడ్జెట్ లెక్కల ప్రకారం రసాయనిక ఎరువుల ధరలు పెరగడంతో పాటు దిగుమతుల కారణంగా వ్యవసాయ ఉత్పత్తుల ధరలు గణనీయంగా పడిపోయే -అవకాశం ఉందని నూతి సత్యనారాయణ తెలిపారు. బడ్జెట్లో అంకెల గారడీ చేసి రూ. 53 లక్షల కోట్లు చూపారు తప్ప ఆదాయ మార్గాలను చూపడంలో ప్రభుత్వం వైఫల్యం చెందిందన్నారు. కేవలం అప్పుల వసూళ్లు, ద్రవ్య లోటు బడ్జెట్పై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. 27శాతం అప్పులు వడ్డీలకే సరిపోతుందని దీనితో అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు ఎలా చేపడతారని నూతి సత్యనారాయణ గౌడ్ అన్నారు,అంకెల్లో చూపడానికి తప్ప ఇది ఆచరణ సాధ్యమయ్యే బడ్జెట్ కాదన్నారు. ఈ దేశంలో కార్మిక వర్గాన్ని ఈ బడ్జెట్ పూర్తిగా విస్మరించిందని సంఘటిత,అసంఘటిత రంగ కార్మికుల ప్రస్థావనే లేదని ఇప్పటికే లేబర్ కోడ్ తో స్వేచ్ఛను హరించిన ప్రభుత్వం ఇప్పుడు సంక్షేమాన్ని కార్మికులకు దూరం చేసిందని నూతి సత్యనారాయణ గౌడ్ తెలిపారు. వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కూరుకుపోతే దేశ ఆర్థిక పరిస్థితి మరింత ఇబ్బందికర -పరిస్థితులు ఎదుర్కొంటుందన్నారు. తెలంగాణ పట్ల కేంద్ర మంత్రి మరోసారి వివక్షను ప్రదర్శించారని ఆంధ్రప్రదేశ్ తో పోల్చినప్పుడు కనీస కేటాయింపులు కూడా జరపలేదని ఆయన తెలిపారు. కార్పోరేట్, సంపన్న వర్గాలకు అనుకూల బడ్జెట్ తప్ప ఈ బడ్జెట్తో సామాన్యులకు ఒరిగేది ఏమి లేదని ఆయన తెలిపారు.

# గోనెబత్తాల ముసుగులో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహం

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి :**
వైరా ప్రధాన రింగ్ రోడ్డు సెంటర్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి పాత గోనె సంచితో మున్సిపల్ అధికారులు ముసుగేశారు. వైరా మున్సిపల్ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో, ఎన్నికల కోడ్ నిబంధనల ప్రకారం అధికారులు రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగులు వేశారు. ఎన్నికలు జరుగుతున్నప్పుడు రాజకీయ నాయకుల విగ్రహాలకు ముసుగు వేయాలనే రాజ్యాంగ నిబంధన ఉంది. అయితే వైరాలో రింగ్ రోడ్డు సెంటర్లో



ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి అవమానకరంగా పాత గోనె సంచిని తగిలించి ఆయన మొహం కనపడకుండా చేశారని, అధికారుల చర్యకు రాజీవ్ గాంధీ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ శ్రేణులు కొంతమంది రాజీవ్ గాంధీ విగ్రహానికి వైట్ క్లాత్ తోని విగ్రహానికి ముసుగు ధరించాలని కోరుతున్నారు. ఈ విషయం మున్సిపల్ కమిషనర్ గురు లింగం దృష్టికి ప్రజా జ్యోతి తీసుకెళ్లగా గోనిసంచెను తొలగించి వైట్ క్లాత్ తో ముసుగుని ధరిస్తామని చెప్పారు.

# కాంగ్రెస్ పార్టీ గుర్తు ఎవరికిచ్చిన అందరు పని చేయాల్సిందే.. మంత్రి కొండా సురేఖ

## - వైరా కాంగ్రెస్ వర్గ విభేదాలతో సతమతం.!

**ఖమ్మం వైరా: ఫిబ్రవరి 1 ప్రజాజ్యోతి**
వైరా మున్సిపాలిటీలో ఉన్న 20 వార్డులను గెలుసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులందరు సమిష్టిగా పనిచేసి పురపాలకాన్ని కైవాసం చేసుకోవాలని, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. ఖమ్మం జిల్లాలోని మున్సిపాలిటీల ఇన్చార్జిగా వచ్చిన ఆమే ఆదివారం వైరా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సమిష్టిగా పనిచేసి మున్సిపాలిటీని గెలిపించుకోవాలని అన్నారు. వర్గ విభేదాలతో పార్టీకి వ్యతిరేకంగా పనిచేస్తే, అధిష్టానం చర్యలు తీసుకుంటుందని హెచ్చరించారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి ఐక్యంగా ముందుకు పోవాలని అన్నారు. మున్సిపాలిటీలో 190 మంది నామినేషన్ వేస్తే కాంగ్రెస్ పార్టీ నుంచి 92 మంది నామినేషన్ వేశారని, వారందరికీ టిక్కెట్లు సాధ్యం కాదు కాబట్టి, 20 వార్డులకి 20 మందికి మాత్రమే బీ ఫాములు సాధ్యమైద్దని అన్నారు. పార్టీ నిర్ణయించిన అభ్యర్థికి



అందరూ కలిసికట్టుగా పనిచేసి గెలిపించుకోవాలని తెలిపారు. పార్టీ బీఫామ్ రానివాళ్లు నిరాశ చెందవద్దని, పార్టీలో అనేక నామినేట్ పదవులు ఉన్నాయని పార్టీని నమ్ముకున్న నాయకులకు కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తామని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో పనిచేసే ప్రతి ఒక్కరు కాంగ్రెస్ కుటుంబం అని తెలిపారు. వైరా కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర హస్తకళలలో చైర్మన్ నాయుడు సత్యం, మాజీ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ళ దుర్గాప్రసాద్, మాజీ మార్క్ పెయిడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్ర రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, ఏఎంసీ చైర్మన్ బొల్ల గంగారావు, మున్సిపల్ మాజీ చైర్మన్ సూతకాని జైపాల్, ఖమ్మం నగర అధ్యక్షులు చౌదరి, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు సౌజన్య, నాయకులు మెట్టపల్లి నాగి, పనితి సైదులు, ఎడ్లపల్లి వీరయ్య చౌదరి, నంబూరు కార్తీక్, రత్నాకర్, పొదిలి హరినాద్, కనగంటి నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి కళ్యాణం

## -పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్



**కారేపల్లి, ఫిబ్రవరి 1, ప్రజా జ్యోతి :** సింగరేణి మండల పరిధిలోని భీక్య తండా గ్రామంలో కొలువుదీరిన శ్రీ గోపయ్య సమేత శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. అమ్మవారి మాల ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వై రా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ ముఖ్య అతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ మార్గంలో నడవాలని పేర్కొన్నారు. అనంతరం ఆలయ ధర్మకర్త అజ్మీర కృష్ణ ఆధ్వర్యంలో రాము నాయక్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు గూగులోత్ కృష్ణ వేణి, వీరు నాయక్, దండు ప్రవీణ్ ,ఉప సర్పంచ్ లాలు, నాయకులు అజ్మీర వీరన్న, వాంకుడోత్ విజయ్, జరుపల ప్రసాద్, గుగులొత్ హారు తదితరులు పాల్గొన్నారు.



# గంగమ్మ తల్లి సత్రం కు కుర్చీలు అంధ జేసినధాత

**కారేపల్లి, ఫిబ్రవరి 1, ప్రజా జ్యోతి:**
సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లిలో సుబ్బయ్య కుంట చెరువు ఒడ్డున వెలసిన శ్రీ గంగమ్మ తల్లి అమ్మవారి గుడికి సంబంధించిన సత్రానికి మండల పరిధిలోని లింగం బంజారా గ్రామ నివాసి మేకల నాగార్జున యాదవ్ తాత మేకల రాఘవయ్యా యాదవ్ జ్ఞాపకార్థం వంద కుర్చీలు ఆలయ ధర్మకర్త ఇమ్మడి తిరుపతిరావుకి బహుకరించారు. ఈ సందర్భంగా ఇమ్మడి మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగ పడే గంగమ్మ తల్లి సత్రానికి నాగార్జున యాదవ్ వాళ్ళ తాతా పేరు తో కుర్చీలు ఇవ్వడం శుభ పరిమాణం అని అన్నారు. అదే విధంగా గుడి పూర్తి కావడం కొరకు దాతలు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబెర్స్ ఏ. అంజయ్య, పి. లింగమ్మ. మేకల కుమార్. వ్యాపార వేత్తలు సురేందర్ మానియార్,ఎనిక రవి, రాము,కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డగోడ ఐలయ్య,గూగులోతూ సంతోష్,ఏ.




రామారావు,తొగర శ్రీను, కంపాటి రవి,సాగర్, ఎస్. వెంకన్న,పుట్ట నాగేశ్వరావు,కేతిమల సుధాకర్, కళ్యాణ్,మద్దేబోయిన మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 28 వరకు సిటీ పోలీస్ యాక్ట్ అంక్షలు అమలు

(మొదటి పేజీ తరువాయి)

సోషల్ మీడియాలో అనవసరమైన విషయాలను, అసత్యాలను వ్యాప్తి చేసిన వారిపై కేసులను నమోదు చేయబడతాయని తెలిపారు. చట్టపరంగా జారీ చేసిన ఆదేశాలను ఎవరైనా ఉల్లంఘించినట్లయితే సిటీ పోలీస్ ఆక్ట్ ప్రకారం చర్యలు తప్పవు అని తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు .ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా సిటీ పోలీసు యాక్ట్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమీషనర్ తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం కార్యాచరణ ను రూపొందించినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఈ నెల 12 న నేలకొండపల్లి లో పార్టీ పాలేరు నియోజకవర్గ సమావేశంను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ -సమావేశం కు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కోదండరామ్ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో భవిష్యత్ పోరాటాల పై రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు. కావునా సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో జిల్లా నాయకులు మాదాసు శ్రీనివాసరావు, బి.రాజేందర్, బెల్లంకొండ నాగేశ్వరరావు, మందడి వెంకటేశ్వరరావు. తీగ రాములు తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా నవ చండీయాగం



**నేలకొండపల్లి, ఫిబ్రవరి 1 ప్రజా జ్యోతి:** మండలం లోని కొత్తకొత్తూరు శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవాలయం.లో ఆదివారం నవ చండీయాగం అంగరంగ వైభవంగా జరిగింది.తెల్లవారు జాము నుంచే దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలతో పాటు జీవరాశులు అన్ని సుఖ సంతోషాలతో ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు. మహాలక్ష్మి, మహాకాళీ, మహా సరస్వతీ స్వరూపిణీ, చండీ పరాశక్తి ల నవ చండీయాగం వేద పండితులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం, దేశ, రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం ఆలయ ప్రధాన అర్చకులు పంతంగి పవన్ కుమార్ శర్మ తో పాటు పలువురు పండితులు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

# అభివృద్ధికే ఓటేయండి

మరియు మంత్రివర్గ సభ్యుల సూచనల మేరకు అభ్యర్థుల ఎంపిక సజావుగా జరుగుతుందని,ఎక్కడైనా పొరపొచ్చాలు ఉంటే నాయకుల మధ్య సమన్వయం చేస్తామని,అదే విధంగా అధినాయకత్వానికి వివరిస్తామని అన్నారు.పాత్రికేయులు అందరు గత ప్రభుత్వానికి,ప్రజా పాలన గావిస్తున్న ప్రజా ప్రభుత్వానికి మద్దతుగా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు దీపక్ చౌదరి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు కొత్త సీతారాములు దొబ్బల సౌజన్య వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ గౌస్, బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్,జెర్రిపోతుల అంజనీ కుమార్,ముళ్ళపాటి సీతారాములు, రంగా జనార్దన్,ఏలూరి రవికుమార్, గజ్జి సూర్యనారాయణ,బచ్చలకూరి నాగరాజు, బెజ్జం గంగాధర్ ,కిరణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో అత్యాధునిక 'కూరపాటి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్' ప్రారంభం

చుట్టుపక్కల జిల్లాలకు, పొరుగు రాష్ట్రాలకు వైద్య హబ్‌గా మారుతోందని, కూరపాటి వంటి సూపర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ రావడం శుభపరిణామమని కొనియాడారు. సేవా దృక్పథం ముఖ్యం వైద్యం అనేది కేవలం వ్యాపారం కాదని,అదొక పవిత్రమైన సేవ అని మంత్రి గుర్తుచేశారు. పేద ప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందుబాటు ధరల్లో అందించాలని యాజమాన్యాన్ని కోరారు. ?ప్రభుత్వ సహకారం ఆరోగ్య రంగంలో ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుందని, అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను కాపాడాలని పిలుపునిచ్చారు. అభినందనలు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ మేనేజింగ్ డైరెక్టర్ ఆధ్వర్యంలో ఈ హాస్పిటల్ జిల్లాలోనే అత్యుత్తమ సేవలందిస్తుందని ఆశిస్తున్నట్లు మంత్రి ఆకాంక్షించారు.మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ ?హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ మాట్లాడుతూ తమ లక్ష్యాలను వివరించారు.లక్ష్యం వైద్యం కోసం హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, అన్ని రకాల అత్యవసర చికిత్సలను ఖమ్మంలోనే అందించాలనే సంకల్పంతో ఈ హాస్పిటల్‌ను స్థాపించాం. ?సదుపాయాలు మా హాస్పిటల్‌లో 24 గంటలు (24/7) ఎమర్జెన్సీ సేవలు, అత్యాధునిక ఆపరేషన్ థియేటర్లు, అధునాతన డయాగ్నోస్టిక్ ల్యాబ్,అనుభవజ్ఞులైన స్పెషలిస్ట్ డాక్టర్ల బృందం అందుబాటులో ఉంది. ?రోగి భద్రత రోగులకు ఇచ్చే చికిత్సలో నాణ్యత, పారదర్శకత మరియు మానవత్వానికి తాము పెద్దపీట వేస్తామని ఆయన హామీ ఇచ్చారు.బిజీ షెడ్యూల్‌లో కూడా హాస్పిటల్‌ను ప్రారంభించేందుకు విచ్చేసిన మంత్రి తుమ్మల కి, ఇతర అతిథులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. హాస్పిటల్ ప్రత్యేకతలుమల్టీ స్పెషాలిటీ సేవలు కార్డియాలజీ,న్యూరాలజీ,ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్. ?అత్యవసర విభాగం ప్రమాదాలకు గురైన పేషెంట్లకు తక్షణ చికిత్స అందించే ట్రామా కేర్ సెంటర్ ఐసీయూ క్రిటికల్ కేర్ కోసం వెంటిలేటర్ సదుపాయంతో కూడిన బెడ్స్ ఉన్నవి అన్నారు. ఈ కార్యక్రమంలో నగర ప్రముఖులు,ప్రజా ప్రతినిధులు,వైద్య రంగ నిపుణులు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బోస్టన్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డితో తెలంగాణ కాంగ్రెస్ ఎన్నారై యల్మారెడ్డి నరేందర్ రెడ్డి నేతల కీలక భేటీ





**తిరుమలాయపాలెం ఫిబ్రవరి 1 (ప్రజా జ్యోతి ) :** అమెరికాలోని బోస్టన్ నగరంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో తెలంగాణ కాంగ్రెస్ ఎన్నారై అధ్యక్షులు యల్మారెడ్డి నరేందర్ రెడ్డి నాయకులు కీలక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఐఓసీ తెలంగాణ ఎన్ఆర్ఐ అధ్యక్షులు యల్మారెడ్డి నరేందర్ రెడ్డి పాల్గొని ప్రస్తుత రాజకీయ పరిణామాలు కాంగ్రెస్ ప్రభుత్వం పాలన దిశ భవిష్యత్తు విహారపై ముఖ్యమంత్రితో విస్తృతస్థాశీగా చర్చించారు. తెలంగాణలో ప్రజా పాలనకు ప్రజల మద్దతు పెరుగుతుందని విదేశాల్లో ఉన్న తెలంగాణ వాసులు కూడా రాష్ట్ర అభివృద్ధి కోసం భాగస్వాములు అవ్వాలని ఈ సందర్భంగా నేతలు అభిప్రాయపడ్డారు వేదిక జరిగిన ఈ భేటీ తెలంగాణ రాజకీయాల్లో అంతర్జాతీయ స్థాయిలో కాంగ్రెస్ బలం స్పష్టంగా ప్రతిబింబించిందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్ఆర్ఐ సెల్ కన్వీనర్ ఎల్మారెడ్డి నరేందర్ రెడ్డి తో పాటు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ నాయకులు ప్రదీప్ సామల, శరత్ చంద్ర, రాయదాస్,శ్రీధర్ పటేల్, పోస్టల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

### - సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మిరాజు



**కారేపల్లి, ఫిబ్రవరి 1, ప్రజా జ్యోతి:**

ఆపదలో ఉన్న వారికి రక్తం ఇవ్వటం ద్వారా ప్రాణాలు కాపాడిన వార అవుతారని సింగరేణి మండల పరిధిలోని ఉసిరికాయలపల్లి సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మిరాజు అన్నారు. ఆదివారం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయ అవరణంలో తలసేమియావ్యాధి గ్రస్తులకు సర్పంచ్ వరలక్ష్మిరాజు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈశిబిరాన్ని ప్రారంభించిన సర్పంచ్ మాట్లాడుతూ తలసేమియా వ్యాధి గ్రస్తులకు నిత్యం రక్తం ఎక్కించటం అవసరమన్నారు. వారికి ఆరోగ్యవంతులైన వారు రక్తం దానం చేయటం ద్వారా వ్యాధిగ్రస్తులకు ప్రాణదాతలు అవుతారన్నారు. ఉసిరికాయలపల్లి పంచాయతీలో అభివృద్ధితో పాటు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.